www.siddipetpower.com

# సిద్ధిపేట పవర్

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలుగు రాష్ట్రాల నుండి విడుదలవుతున్న
సంచలన సమాచార దినపత్రిక 'సిద్ధిపేట పవర్' తెలుగు దినపత్రికలో
పనిచేయుటకు అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్ లు ఆర్సి ఇంచార్జ్ లు కావలెను

ఆసక్తి ఉన్నవారు వెంటనే సంప్రదించండి

ఫోన్ : 9866338848

సంపుటి: 01 | సంచిక: 19 | హైదరాబాద్ | మంగళవారం | 08-04-2025 | పేజీలు: 04

## పెట్రోల్, డీజిల్ ధరలపై ఎక్సైజ్ డ్యూటీ పెంపు

- రూ. 2 చొప్పున పెంచుతూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం
- రిటైల్ ధరల్లో ఎలాంటి పెరుగుదల ఉండదని వెల్లడి
- పెరిగిన ధరలు అర్ధరాత్రి నుంచే అమల్లోకి



02

## హెచ్ సీయూ భూ వివాదంపై హైకోర్టు విచారణ వాయిదా

ఈ నెల 24కి వాయిదా వేసిన తెలంగాణ హైకోర్టు.




02

# తక్షణ డిమాండ్లను నెరవేర్చాలి

## లేకపోతే సమావేశానికి మేం రాం

## హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు

## సచివాలయంలో మంత్రుల కమిటీ భేటీ



**హైదరాబాద్ ఏప్రిల్ 07(సిద్దిపేట పవర్):**

కంచె గచ్చిబౌలి భూముల వివాదంపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన మంత్రుల సబ్ కమిటీ సోమవారం సచివాలయంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన భేటీ అయ్యింది. ఈ సమావేశానికి కమిటీ సభ్యులు మంత్రులు దుదిల్లా శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు హాజరయ్యారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ప్రత్యేక ఆహ్వానితులు వంశీచందర్ రెడ్డి, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులు ప్రొఫెసర్ సౌమ్య దేచమ్మ సీసీ, ప్రొఫెసర్ శ్రీపర్ణ దాస్, ప్రొఫెసర్ భంగ్య భూక్య, పౌర సంఘాల ప్రతినిధులు విస్సా కిరణ్‌కుమార్, వి. సంధ్య, కె. సజయ, ఇమ్రాన్ సిద్ధిఖీ, సీడబ్ల్యూఎస్ఇండియా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సబ్ కమిటీతో హైదరాబాద్ విశ్వవిద్యాలయ ఉపాధ్యాయ సంఘం, పౌర సంఘాల ప్రతినిధులు సమావేశమై పలు డిమాండ్లను మంత్రుల కమిటీ దృష్టికి తీసుకువచ్చారు. 'హెచ్ సీయూ క్యాంపస్ నుండి పోలీసు బలగాలను వెంటనే ఉపసంహరించుకోవాలి. నిషేధాజ్ఞలను వెనక్కి తీసుకోవాలి. ఆందోళనలో పాల్గొన్న విద్యార్థులపై ఇటీవల నమోదు చేసిన అన్ని కేసులను ఉపసంహరించుకోవాలి. ఇప్పటికీ పోలీసు కస్టడీలో ఉన్న ఇద్దరు విద్యార్థులను వెంటనే విడుదల చేయాలి. కేంద్ర సాధికార కమిటీ క్యాంపస్‌ను

మిగతా 2వ పేజీలో

## కిషన్ రెడ్డి, బండి సంజయ్ కలలు కనడం మానండి..



02

పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్
కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బండి సంజయ్ లపై తీవ్ర విమర్శలు
11ఏండ్లు తెలంగాణకు ఏమి తెచ్చారో కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు వైట్ పేపర్ రిలీజ్ చేయండి

## హెచ్ సీయూ విద్యార్థులపై నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించండి

**పోలీసు అధికారులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆదేశం**

**హైదరాబాద్ ఏప్రిల్ 07(సిద్దిపేట పవర్):**

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులపై నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో Hcu టీచర్స్ అసోసియేషన్, సివిల్ సొసైటీ గ్రూప్స్ తో సబ్ కమిటీ సభ్యులైన మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి చర్చల

మిగతా 2వ పేజీలో



02


## ఓ గుంట నక్క.. నన్ను బొచ్చు కుక్క అంటుంది

ప్రజల భూములను కాపాడటంలో రేసు కుక్కలా పోరాడతా
కడియం శ్రీహరిపై పల్లా రాజేశ్వర్ రెడ్డి కామెంట్స్



02

## భద్రాద్రి రామయ్యకు పట్టాభిషేకం



02

కనులారా వీక్షించిన భక్త జనం
పట్టువస్త్రాలు సమర్పించిన గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ
మిథిలా మండపంలో మారుమోగిన రామనామ స్మరణ
మిన్నంటిన జైశ్రీరామ్ నినాదాలు..
పులకించిన భక్తజనం
ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసిన అధికార యంత్రాంగం
అభినందించిన మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు

## నడిరోడ్డులో గర్భవతి భార్యపై బండరాయితో దాడి చేసిన భర్త

- హైదరాబాద్ లోని నేరేలింగంపల్లి ప్రాంతంలో దారుణ ఘటన
- సీసీటీవీలో ఘటన రికార్డ్
- భార్యపై బండరాయితో పదేపదే దాడి చేసిన భర్త.



02

## కొత్త ఎమ్మెల్సీల ప్రమాణ స్వీకారం పూర్తి


తెలంగాణ రాష్ట్ర శాసనమండలిలో కొత్త ఎమ్మెల్సీల ప్రమాణ స్వీకారం పూర్తి
శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి నేతృత్వంలో ప్రమాణ స్వీకారం.




02

## కేసీఆర్ రాములవారిని అవమానించారు..

నిరుపేద ఇంటికి వెళ్లి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్న బియ్యంతో భోజనం చేసారు.
చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హాట్ కామెంట్స్





02

www.siddipetpower.com

WWW.SIDDIPETPOWER.COM

# భద్రాద్రి రామయ్యకు పట్టాభిషేకం


- కనులారా వీక్షించిన భక్త జనం
- పట్టువస్త్రాలు సమర్పించిన గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ
- మిథిలా మండపంలో మారుమోగిన రామనామ స్మరణ
- మిన్నంటిన జైశ్రీరామ్ నినాదాలు.. పులకించిన భక్తజనం
- ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసిన అధికార యంత్రాంగం
- అభినందించిన మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు

**భద్రాచలం ఏప్రిల్ 07(సిద్దిపేట పవర్):**

భద్రాచలంలోని మిథిలా ప్రాంగణంలో సోమవారం రామచంద్ర స్వామి పట్టాభిషేకం వైభవంగా జరిగింది. తొలుత రామాలయ భద్రుని మండపంలో అర్చక స్వాములు స్వామివారి పాదుకలకు అభిషేకం చేశారు. రాజ లాంఛనాలతో పవిత్ర పావన గౌతమీ నదీ తీరం నుంచి తీర్థములు తీసుకు రాగా, భాజా భజంత్రీల సందడి, సన్నాయి మేళాలు, భక్తుల కోలాటంతో సీతారామచంద్ర స్వామి వారికి తిరువీధి కార్యక్రమం నిర్వహించారు. ఆ తర్వాత మిథిలా ప్రాంగణానికి తీసుకు వచ్చారు. శిల్పకళా శోభిత కల్యాణ మండపంపై స్వామి వారిని ప్రతిష్టింపజేశారు. విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచనం నిర్వహించారు.

**రాజదండం, రాజముద్రిక అందజేత..**

రామయ్యకు పాదుకలు, రాజదండం, రాజముద్రిక, స్వర్ణ కిరీటం, ఖడ్గం, రత్నాభరణం ధరింపజేశారు. శ్రీరామ పట్టాభిషేక పారాయణం గావించారు. రుగ్వేదం, యజుర్వేదం, సామవేదం, ఆదర్వణ వేదం, విష్ణు పురాణం, భగవత్ శాస్త్రం తదితర పారాయణం చేశారు. పుష్కర నదీ జలాలతో మహాకుంభ ప్రాంతాన్ని తీర్థ సంప్రోక్షణ చేశారు. పుష్కర నదీ జలాలను తీసుకువచ్చి పవిత్ర స్నానం ఆచరింపజేశారు. 11శ్లోకాలను పటించి స్వామివారికి హారతిచ్చారు. అర్చక స్వాములు భక్తులతో పలు స్తోత్రాలను పఠింపజేశారు. శ్రీరామ నామ స్మరణలతో మిథిలా ప్రాంగణం ప్రతిధ్వనించింది. పట్టాభిషేకం అనంతరం భక్తులపై పుణ్య నదీ జలాలనుజల్లారు.



**పట్టు వస్త్రాలు సమర్పించిన గవర్నర్**

తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ శ్రీరామ పట్టాభిషేకం వేడుకకు హాజరై స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. మహోత్సవాన్ని ఆద్యాంతం తిలకించారు. తొలుత రామాలయంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యేలు డాక్టర్ తెల్లం వెంకట్రావు, కోరం కనకయ్య, కలెక్టర్ జితేష్ వి.పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్, ఐటీడీఏ పీఓ రాహుల్, రామాలయం ఈవో రమాదేవి తదితరులు పట్టాభిషేకం వేడుకలో పాల్గొన్నారు. గవర్నర్ పర్యటన నేపథ్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటుచేశారు. వేడుకలు విజయవంతంలో కలెక్టర్, ఎస్పీ, రామాలయం ఈవో కీలక భూమిక పోషించారు. వారిని మంత్రి తుమ్మల ప్రత్యేకంగా అభినందించారు.

## పెట్రోల్, డీజిల్ ధరలపై ఎక్సైజ్ డ్యూటీ పెంపు

- రూ. 2 చొప్పున పెంచుతూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం
- రిటైల్ ధరల్లో ఎలాంటి పెరుగుదల ఉండదని వెల్లడి
- పెరిగిన ధరలు అర్ధరాత్రి నుంచే అమల్లోకి

**హైదరాబాద్ ఏప్రిల్ 07(సిద్దిపేట పవర్):**

దేశవ్యాప్తంగా సోమవారం పెట్రోల్, డీజిల్ ధరలపై ఎక్సైజ్ డ్యూటీని పెంచుతూ కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పెట్రోల్, డీజిల్ పై లీటరుకు రూ. 2 చొప్పున ఎక్సైజ్ డ్యూటీని పెంచింది. ఈ పెరిగిన ధరలు ఇవాళ అర్ధరాత్రి నుంచి అమల్లోకి రానున్నాయి. అయితే, పెట్రోల్, డీజిల్ రిటైల్ ధరలలో మాత్రం ఎటువంటి పెరుగుదల ఉండదని ప్రభుత్వం వెల్లడించింది. ఇక ఈ పెంపు అనేది ప్రభుత్వ ఖజానాకు అదనపు ఆదాయాన్ని చేకూరుస్తుంది. ఆర్థిక మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ ప్రకారం పెట్రోల్‌పై ఎక్సైజ్ సుంకం లీటరుకు రూ. 13కి పెరిగింది. డీజిల్‌పై లీటరుకు రూ. 10కి పెరిగింది. కాగా, ప్రపంచ చమురు ధరలలో కొనసాగుతున్న హెచ్చుతగ్గులు, ట్రంప్ ప్రతీకార సుంకాల మధ్య ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. ఇక ఇంధనంపై ఎక్సైజ్ సుంకం అనేది దేశంలోని వస్తువుల తయారీ లేదా ఉత్పత్తిపై కేంద్ర ప్రభుత్వం విధించే పరోక్ష పన్ను. అయితే పెట్రోల్, డీజిల్ ఉత్పత్తి లేదా దిగుమతి సమయంలో చమురు మార్కెటింగ్ కంపెనీల నుంచి ప్రభుత్వం కొంతమేర వసూలు చేస్తుంది. ఇది కేంద్రానికి ప్రధాన ఆదాయ వనరు కూడా.

## హెచ్ సీయూ భూ వివాదంపై హైకోర్టు విచారణ వాయిదా

**ఈ నెల 24కి వాయిదా వేసిన తెలంగాణ హైకోర్టు.**

**హైదరాబాద్ ఏప్రిల్ 07(సిద్దిపేట పవర్):**

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల విషయంలో ఇటీవల కొందరు వ్యక్తులు సోషల్ మీడియా వేదికగా ఫేక్ వీడియోలు, తప్పుడు ఫోటోలను ప్రసారం చేస్తూ కావాలనే వివాదం సృష్టిస్తున్న దృష్ట్యా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ ఫేక్ ప్రచారంలో యూనివర్సిటీ భూములను అక్రమంగా ఆక్రమించారని, పర్యావరణాన్ని ధ్వంసం చేశారనీ, వన్యప్రాణులకు నష్టం వాటిల్లిందంటూ ఊహాగానాలు వ్యాప్తి చెయ్యడం ప్రభుత్వం దృష్టికి వచ్చింది. దీనిపై సీఎం రేవంత్ రెడ్డి సీరియస్‌గా స్పందిస్తూ, ఈ తప్పుడు ప్రచారంపై చట్టపరంగా కోర్టుకు వెళ్లాలని అధికారులను ఆదేశించారు. దీనితో ఆ కేసు నేడు విచారణ చేపట్టారు.

ఇక హెచ్ సీయూ భూ వివాదం సంబంధించిన కేసుపై ప్రస్తుతం తెలంగాణ హైకోర్టులో విచారణ కొనసాగుతోంది. తాజాగా ఈ వ్యవహారంపై హైకోర్టు విచారణను ఈ నెల 24కి వాయిదా వేసింది. డివిజన్ బెంచ్ వ్యాఖ్యానిస్తూ, ఈ అంశం సుప్రీంకోర్టు పరిధిలో ఉన్నదని పేర్కొంది. అలాగే కోర్టుకు కౌంటర్, రిపోర్ట్‌ను ఈ నెల 24 లోగా సమర్పించాలని సంబంధిత అధికారులను హైకోర్టు ఆదేశించింది. ఈ పరిణామాలతో హైదరాబాద్ యూనివర్సిటీ భూముల వివాదం మరింత కీలకంగా మారింది. సోషల్ మీడియా వేదికగా అసత్యపు ప్రచారాలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. విచారణ సందర్భంగా న్యాయపరమైన నివేదికలు, వాస్తవ ఆధారాలతో కూడిన వివరాలు కోర్టుకు సమర్పించనున్నారు.

## ఓ గుంట నక్క.. నన్ను బొచ్చు కుక్క అంటుంది

- ప్రజల భూములను కాపాడటంలో రేసు కుక్కలా పోరాడతా
- కడియం శ్రీహరిపై పల్లా రాజేశ్వర్ రెడ్డి కామెంట్స్

**వరంగల్ ఏప్రిల్ 07(సిద్దిపేట పవర్):**

స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వ్యాఖ్యలపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ దయతో గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఓ గుంట నక్క.. తనను బొచ్చు కుక్క అని విమర్శిస్తోందని ఆయన అన్నారు. 'అవును నేను కుక్కనే.. నన్ను నమ్మిన కేసీఆర్‌కు విశ్వాసమైన కుక్కలా ఉంటా.. కానీ ఒక పార్టీలో గెలిచి అధికారం కోసం మరో పార్టీలోకి దుంకే నీలాంటి గుంటనక్కను మాత్రం కాను' అంటూ పల్లా సెటైర్ వేశారు. బీఆర్ఎస్ రజతోత్సవాల నేపథ్యంలో సోమవారం జనగామలో సన్నాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. తన మీద నమ్మకం ఉంచి తనను గెలిపించిన ప్రజలు, నాయకులను కాపాడుకునేందుకు కాపలా కుక్కలాగా తాను పనిచేస్తానని అన్నారు. అలవిగాని హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించడంలో, ప్రజల భూములను కాపాడటంలో రేసు కుక్కలా పోరాడతానంటూ ఆయన తీవ్ర స్థాయిలో మండిపడుతూ కామెంట్స్ చేశారు

## కొత్త ఎమ్మెల్సీల ప్రమాణ స్వీకారం పూర్తి

- తెలంగాణ రాష్ట్ర శాసనమండలిలో కొత్త ఎమ్మెల్సీల ప్రమాణ స్వీకారం పూర్తి
- శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి నేతృత్వంలో ప్రమాణ స్వీకారం.

**హైదరాబాద్ ఏప్రిల్ 07(సిద్దిపేట పవర్):**

తెలంగాణ రాష్ట్రంలో కొద్దీ రోజుల క్రితం జరిగిన రెండు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ, ఒక గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించిన సభ్యులు నేడు (సోమవారం) శాసన మండలిలో ప్రమాణ స్వీకారం చేశారు. శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తరపున మల్కా కొమురయ్య, అంజి రెడ్డి ఎమ్మెల్సీగా ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమానికి బీజేపీ నుంచి ముఖ్య నాయకులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎం. లక్ష్మణ్, రఘునందన్ రావులు హాజరయ్యారు.

ఇక మరోవైపు, ఎమ్మెల్యే కోటా నుంచి కాంగ్రెస్ పార్టీకి చెందిన విజయశాంతి, అద్దంకి దయాకర్, శంకర్ నాయక్, నెల్లికంటి సత్యంలు శాసన మండలికి నూతనంగా ఎన్నికయ్యారు. వీరికి కూడా గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ తరపున మంత్రులు ధానికోట శ్రీధర్ బాబు, నక్కా ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే నల్గొండఖమ్మంవరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పీఆర్టీయూ అభ్యర్థి శ్రీపాల్ రెడ్డి విజయం సాధించి శాసన మండలిలో సభ్యుడిగా ప్రమాణం చేశారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంతో శాసన మండలిలో రాజకీయ శక్తుల సమీకరణల్లో మార్పులు చోటుచేసుకుంటున్నట్లు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## దిల్ షుక్ నగర్ పేలుళ్ల కేసులో నేడే తీర్పు

- దిల్ షుక్ నగర్ పేలుళ్ల కేసులో నేడే తీర్పు

**హైదరాబాద్ ఏప్రిల్ 07(సిద్దిపేట పవర్):**



దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన దిల్ షుక్ నగర్ పేలుళ్ల కేసులో నేడు హైకోర్టు కీలక తీర్పు ఇవ్వనుంది. 2013లో ఉగ్రవాదులు కుట్ర ప్రకారం దిల్ షుక్ నగర్ లో జంట పేలుళ్లు జరిపిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో 18మంది చనిపోగా 130మంది గాయపడ్డారు. దీనిపై విచారణ జరిపిన ఎన్ఐఏ ఇండియన్ ముజాహిదీన్ ఉగ్రవాద సంస్థ వ్యవస్థాపకుల్లో ఒకడైన రియాజ్ బత్కల్, అతని సోదరుడు యాసిన్ బత్కల్ తోపాటు మరికొందరిని నిందితులుగా గుర్తించింది. ఈ క్రమంలో యాసిన్ తోపాటు మరో అయిదుగురిని అరెస్ట్ చేసి ఫాస్ట్ ట్రాక్ కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేసింది. కేసును విచారించిన కోర్టు యాసిన్ తోపాటు అసదుల్లా అక్తార్, వఖాస్, తెహసీన్ అక్తర్, ఎజాజ్ షేక్, సయ్యద్ మక్బుల్ లకు ఉరి శిక్ష విధించింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ నిందితులు హైకోర్టులో పిటిషన్ వేశారు. దీనిపై హైకోర్టు నేడు కీలక తీర్పు ఇవ్వనుంది. కాగా, ఈ కేసులో ప్రధాన నిందితుడు రియాజ్ భత్కల్ ఇప్పటికీ పరారీలో ఉన్నాడు.

## హెచ్‌సీయూ విద్యార్థులపై నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించండి

మొదటిపేజి తరువాయి

తదుపరి డిప్యూటీ సీఎం ఆదేశాలు జారీ చేశారు. జ్యూడిషియల్ రిమాండ్ లో ఉన్న ఇద్దరు విద్యార్థులకు సంబంధించి కేసుల ఉపసంహరణకు వెంటనే చర్యలు చేపట్టాలని సూచించారు. కేసుల ఉపసంహరణ క్రమంలో ఎటువంటి న్యాయపరమైన సమస్యలు ఉత్పన్నం కాకుండా పోలీస్ అధికారులకు తగు సూచనలు చేయవలసిందిగా న్యాయశాఖ అధికారులను ఆదేశించారు.

ఇటీవల హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోని 400 ఎకరాలను తెలంగాణ ప్రభుత్వం వేలం వేయడాన్ని నిరసిస్తూ విద్యార్థులు ఆందోళనలకు దిగిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. Hcu, కంచె గచ్చిబౌలి స్థలాల్లో ఎలాంటి పనులు చేయొద్దని ప్రభుత్వాన్ని హెచ్చరించింది. HCU కంచె గచ్చిబౌలి సమస్యపై తెలంగాణ ప్రభుత్వం.. డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు మంత్రులతో కమిటీ వేసింది.

## నడిరోడ్డులో గర్భవతి భార్యపై బండరాయితో దాడి చేసిన భర్త

- హైదరాబాద్ లోని శేరిలింగంపల్లి ప్రాంతంలో దారుణ ఘటన
- సీసీటీవీలో ఘటన రికార్డ్
- భార్యపై బండరాయితో పదేపదే దాడి చేసిన భర్త.

**హైదరాబాద్ ఏప్రిల్ 07(సిద్దిపేట పవర్):**

హైదరాబాద్ లోని శేరిలింగంపల్లి ప్రాంతంలో మానవత్వాన్ని కలచివేసే దారుణ ఘటన వెలుగులోకి వచ్చింది. నడిరోడ్డుపై గర్భవతిగా ఉన్న భార్యను భర్తే బండరాయితో పలుమార్లు కొట్టి హత్యకు యత్నించిన ఘటన స్థానికులను ఒక్కసారిగా షాక్‌కు గురిచేసింది. ఈ ఘటన శేరిలింగంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఈ ఘటనకు సంబంధించిన వివరాల్లోకి వెళితే వికారాబాద్‌కు చెందిన ఎండీ బస్రత్ (32), షబానా పర్వీన్ (22) దంపతులు హాఫీజ్‌పేట్ ఆదిత్యనగర్‌లో నివసిస్తున్నారు. ప్రస్తుతం షబానా రెండు నెలల గర్భిణి. మార్చి 29న ఆమె అస్వస్థతకు గురికావడంతో కొండాపూర్ రాఘవేంద్రకాలనీలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడ చికిత్స అనంతరం ఏప్రిల్ 1న రాత్రి ఆమెను డిశ్చార్జ్ చేశారు.

అలా ఆసుపత్రి బయటకు వచ్చిన వెంటనే బస్రత్, షబానా మధ్య గొడవ మొదలైంది. ఈ వాగ్వాదం క్రమంగా పెరిగి రోడ్డుమీదే ఘర్షణగా మారింది. ఈ క్రమంలో కింద పడిన షబానాపై బస్రత్ మానవత్వం మరిచి బండరాయితో దాడి చేశాడు. ఏకంగా 10 నుంచి 12 సార్లు రాయితో తలపై, శరీరంపై మోదడంతో ఆమె అపస్మారక స్థితిలోకి వెళ్లింది. ఆ దాడిలో చనిపోయిందని భావించిన బస్రత్ అక్కడి నుంచి పరారయ్యాడు. ఈ దారుణ సంఘటనను గుర్తించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. దానితో గచ్చిబౌలి పోలీసులు గాయపడ్డ షబానాను తక్షణమే ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె నిమ్స్ ఆసుపత్రిలో కోమా పరిస్థితిలో చికిత్స పొందుతోంది. పోలీసులు ఈ ఘటనపై దర్యాప్తు ప్రారంభించి నిందితుడు బస్రత్‌ను ఏప్రిల్ 3న అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. కుటుంబ కలహాలే ఈ ఘటనకు కారణమై ఉండొచ్చని పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. ఈ ఘటనపై మరింత విచారణ కొనసాగుతోంది. ప్రస్తుతం ఈ ఘటనకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ గా మారింది

## కిషన్ రెడ్డి, బండి సంజయ్ కలలు కనడం మానండి

**హైదరాబాద్ ఏప్రిల్ 07(సిద్దిపేట పవర్):**


పీసీసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బండి సంజయ్ లపై తీవ్ర విమర్శలు గుప్పించారు. మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. "కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ది అమిత్ షాకు చెప్పులు తొడిగిన చరిత్ర.. 11ఏండ్లు తెలంగాణకు ఏమి తెచ్చారో కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు వైట్ పేపర్ రిలీజ్ చేయండి.. చర్చకు సిద్ధమా? అంటూ సవాల్ విసిరారు. మోడీ, అమిత్ షాలు ఆర్డర్ వేస్తేనే కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు పని చేస్తారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో 20వేల ఎకరాల ప్రభుత్వ భూములు కరిగి పోతే కిషన్ రెడ్డి ఎందుకు మాట్లాడలేదు.

10వేల భూములను కేసీఆర్, కేటిఆర్ లు అమ్ముకుంటే కిషన్ రెడ్డి ఏమి చేస్తుండు. కిషన్ రెడ్డి ఒక్క చాన్స్ కావాలని ప్రాధేయపడుతుండు.. తెలంగాణకు ఏమి ఎలగబెట్టారని ఒక్క చాన్స్ అని అడుగుతున్నారు.. మూడు సార్లు మోడీని ప్రధానిని చేస్తే రాష్ట్రానికి ఏమి ఎలగబెట్టారు.. తెలంగాణ ప్రజలు కిషన్ రెడ్డికి ఎమ్మెల్యేగా, ఎంపీగా, కేంద్ర మంత్రిగా అవకాశం ఇస్తే ఏమి చేశారు. మూడో సారి కూడా మతం పేరున ఓట్లు అడిగి అధికారంలోకి వచ్చారు..మెట్రో కోసం ఒక్క రూపాయి తెచ్చిన పాపాన పోలేదు..

మూసి ప్రక్షాళన జరిగి హైదరాబాద్ ప్రజలు సుకపడటం కిషన్ రెడ్డికి నచ్చదు.. మతతత్వ రాజకీయాలు తెలంగాణ ప్రజలకు నచ్చదు.. అందుకే మీకు ప్రజలు చాన్స్ ఇవ్వరు.. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం కల్లా.. విభజన హామీలు కిషన్ రెడ్డికి, బండి సంజయ్ కి పట్టదు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు పగటి కలలు కంటున్నారు.. కేంద్రం తెలంగాణపై సవతి తల్లి ప్రేమ చూపిస్తున్న కూడా పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పని చేస్తోంది.. కిషన్ రెడ్డి, బండి సంజయ్ కలలు కనడం మానండి..

తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఒక కళ.. రాష్ట్రం ఆర్థిక విధ్వంసం అయినా.. ఎన్ని కష్టాలు వచ్చిన.. కేంద్రం సవతి తల్లి ప్రేమ చూపించినా ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నం.. పేద వాళ్లకు సన్న బియ్యం ఇస్తున్నం.. ఇప్పుడు Hcu గురించి మాట్లాడే బీజేపీ నాయకులు.. ఆనాడు లక్షల ఎకరాలు గత ప్రభుత్వం డి ఫారెస్ట్ చేస్తే.. కిషన్ రెడ్డి ఆనాడు ఎందుకు నోరు మేదపలేదు.. మీరు.. మీ బీజేపీ తెలంగాణాకీ ఏం చేసిందో___ వైట్ పేపర్ రిలీజ్ చేయాలి.. ఏఐసీసీ నడుపుతుంది అని మాట్లాడుతున్నారు.. అమిత్షా, మోదీ పర్మిషన్ లేనిదే బ్రేక్ ఫాస్ట్ కూడా చేయరు.. అమిత్ షా మోదీ చెప్పులు మోయలేదా.. సన్నబియ్యం మేమే ఇస్తున్నాం అని బీజేపీ నాయకులు చెప్తున్నారు.. సన్న బియ్యం కార్యక్రమం బీజేపీ పాలిత అన్నీ రాష్టాలలో అమలు చేయండి.. బీజేపీకి వితండవాదం అలవాటైందని" మహేష్ కుమార్ గౌడ్ విరుచుకుపడ్డారు.

## తక్షణ డిమాండ్లను నెరవేర్చాలి




మొదటిపేజి తరువాయి

సందర్శించే ముందు 400 ఎకరాల కంచ గచ్చిబౌలి భూమిలో నష్టం అంచనా మరియు జీవవైవిధ్య సర్వే నిర్వహించడానికి నిపుణులైన అధ్యాపకులు, పరిశోధకులకు అనుమతి ఇవ్వాలి. పైన పేర్కొన్న తక్షణ డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చక పోవడంతో విద్యార్థి జాయింట్ యాక్షన్ కమిటీ ఈ సమావేశానికి హాజరుకాలేదు' అంటూ వారు కమిటీ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే మంత్రుల కమిటీ స్పందిస్తూ ఇలా పేర్కొంది. 'ఇటీవల సుప్రీంకోర్టు ఆదేశం ప్రకారం, పేర్కొన్న 400 ఎకరాల భూమిని రక్షించడానికి పోలీసుల పహారా తప్పనిసరి. క్యాంపస్ లోని మిగిలిన ప్రాంతాల నుండి పోలీసులను ఉపసంహరించుకోవాలనే అంశం గురించి ప్రభుత్వం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కు ప్రభుత్వం నుంచి లేఖ రాస్తాం. విద్యార్థులు, వసతి గృహాల భద్రత గురించి వీసీ హామీ ఇచ్చిన తర్వాత, 400 ఎకరాల్లో మినహా, క్యాంపస్ నుండి పోలీసులను ఉపసంహరించుకుంటాం. విద్యార్థులపై ఉన్న కేసులను ఉపసంహరించుకోవాలనే డిమాండ్‌కు సంబంధించి, హెచ్ సీయూ విద్యార్థులపై దాఖలైన కేసుల పట్ల సానుభూతితో కూడిన దృక్పథానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. అంతే కాకుండా, సాధ్యమైనంత త్వరగా కేసుల ఉపసమహారణకు పోలీసు శాఖ మరియు న్యాయ శాఖతో సంప్రదించి అవసరమైన చర్యలు తీసుకుంటాం. సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాన్ని దృష్టిలో ఉంచుకుని, తదుపరి కోర్టు ఆదేశాలు జారీ చేసే వరకు అధ్యాపకులు, విద్యార్థులు సహా ఎవరిని 400 ఎకరాల్లో సర్వేకు అనుమతించలేము. విద్యార్థులు కోరిన విధంగా యూనివర్సిటీని సందర్శించడానికి కమిటీ అనుకూలంగా ఉంది, కానీ సుప్రీంకోర్టులో కేసు కొనసాగుతున్న దృష్ట్యా న్యాయపరమైన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఇప్పటికిప్పుడు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి మంత్రుల బృందం రాలేదు. అయితే ఈ విషయంపై విద్యార్థుల సూచనలు, సలహాలు వినడానికి మంత్రుల కమిటీ సిద్ధంగా ఉంది' అంటూ మంత్రుల కమిటీ పేర్కొంది.

## కేసీఆర్ రాములవారిని అవమానించారు..

- నిరుపేద ఇంటికి వెళ్లి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్న బియ్యంతో భోజనం చేసారు.
- చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హాట్ కామెంట్స్

**హైదరాబాద్ ఏప్రిల్ 07(సిద్దిపేట పవర్):**

చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మీడియా వేదికగా మాట్లాడారు. ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ.. నిన్న తెలంగాణ ప్రజలు రెండు అపురూప దృశ్యాలు చూశారని వ్యాఖ్యానించారు. భద్రాచలంలో సీతారాముల కళ్యాణం కన్నులపండువగా అత్యంత వైభవంగా జరిగిందని.. రాష్ట్ర ముఖ్యమంత్రి హోదా లో రేవంత్ రెడ్డి దంపతులు స్వామి వారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారని తెలిపారు. గత పదేళ్లుగా ఈ దృశ్యం కోసం తెలంగాణ ప్రజలు, రామభక్తులు ఎదురు చూస్తున్నాట్లు ఆయన పేర్కొన్నారు. ఈ ఏడాది ముఖ్యమంత్రి దంపతులు అత్యంత భక్తి , విశ్వాసాలతో రాముల వారికి పట్టు వస్త్రాలు సమర్పించారని.. దక్షిణ అయోధ్యగా పిలుచుకునే భద్రాచలాన్ని గత పదేళ్లలో కేసీఆర్ పూర్తిగా నిర్లక్ష్యం చేసాడని విస్మరించారు. కేసీఆర్ తన మనవడు హిమాన్షుతో పట్టు వస్త్రాలు పంపించి భద్రాచలం రాములవారిని అవమానించారని ఆయన పేర్కొన్నారు. కేసీఆర్ చర్యలతో రామ భక్తులు ఎంతో మనోవేదనకు గురయ్యారని, కేసీఆర్ కు తెలంగాణ ప్రజలంటే లెక్క లేదు.. చివరకు దేవుళ్ల విషయంలో కూడా ఆయన తీరు అలాగే ఉందని అన్నారు. అలాగే కేసీఆర్ ఒక నియంత, ఆయన అహంకారపూరిత వైఖరిని ప్రజలు గమనించాలని.. మా ముఖ్యమంత్రి ప్రజా పాలనను, తెలంగాణ విశ్వాసాల పట్ల నిబద్ధతను ప్రజలు గమనించాలని ఆయన అన్నారు.


అలాగే తెలంగాణలో నిన్న మరో అపురూప దృశ్యాన్ని ప్రజలు చూశారన్నారు. సారపాకలో అత్యంత నిరుపేద ఇంటికి వెళ్లి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్న బియ్యంతో భోజనం చేశారని.. ముఖ్యమంత్రిగా ఉండి అత్యంత సామాన్యుడిగా ఆ కుటుంబంతో కలిసిపోయి భోజనం చేసిన తీరును తెలంగాణ ప్రజలు ఎప్పటికి గుర్తు పెట్టుకుంటారని అన్నారు. రాష్ట్ర చరిత్రలోనే అత్యంత చారిత్రాత్మక ఘటనగా ఆయన అభివర్ణించారు. పేదోడి కంచంలో సన్న బియ్యం బువ్వ ఉండాలన్న గొప్ప ఆశయంతో ముఖ్యమంత్రి ఈ స్కీం తీసుకువచ్చారని, తెలంగాణ లోని రేషన్ కార్డు దారులంతా సంతోషంతో రేషన్ షాపుల ముందు క్యూ కట్టి బియ్యం తీసుకుంటున్నారని తెలిపారు.

మార్పు అంటే ఇది.. ప్రజా పాలన, పేదల పాలన అంటే ఇది.. అని చెబుతూనే, పదేళ్లలో ప్రగతి భవన్ అనే గడీలో వెండి పళ్లెంలో పంక్ష భక్ష్య పరమాన్నం తిన్నారే తప్ప పేదల బువ్వ గురించి ఆలోచించలేదని అన్నారు. పేదలతో కూర్చుని తినడానికి కూడా ఏనాడు ఇష్టపడలేదని, ఇదే రేవంత్ రెడ్డికి, కేసీఆర్ కు ఉన్న తేడా ఇదే.. అంటూ పేర్కొన్నారు. సన్న బియ్యం ఇవ్వాలన్న ఆలోచన కూడా కేసీఆర్ పదేళ్లలో చేయలేదని, ప్రభుత్వం ఏం చేసినా రాద్ధాంతం చేసే కేటీఆర్, హరీష్ రావు సన్న బియ్యం పైన కిక్కురుమనడం లేదని అన్నారు. సన్న బియ్యం పథకం పైన బీఆర్ఎస్ నేతలు స్పందించాలని.. ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అభినందించాలని ఆయన అన్నారు.

అలాగే సన్న బియ్యం పైన బీఆర్ఎస్ మీడియాలో దుష్ప్రచారం మొదలు పెట్టారని, పేదోడి అన్నంలో మట్టి పోయాలని చూస్తే పాతర వేస్తాం జాగ్రత్త అంటూ హెచ్చరికలు చేసారు. పేద ప్రజల బతుకులను అవమానిస్తున్నారని, సన్న బియ్యం పైన కుట్రలు చేస్తున్నారని.. అభినందించక పోయినా పర్వాలేదు.. అవమానిస్తే మాత్రం తాట తీస్తామంటూ గట్టిగానే హెచ్చరించారు. సన్న బియ్యం పైన బీజేపీ నాయకులు సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని, మోడి సొంత రాష్ట్రం గుజరాత్ లో సన్న బియ్యం ఇస్తున్నారా..? బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడైనా సన్న బియ్యం ఇస్తున్నారా..? అంటూ ప్రశ్నించారు. విద్యా వ్యవస్థలో మైలురాయిలా నిలిచేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారని, 12 యూనివర్సిటీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకానికి ప్రభుత్వం గైడ్ లైన్స్ విడుదల చేయడాన్ని ఆహ్వానిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. యూనివర్సిటీ పునర్నిర్మాణానికి మరో అడుగు వేసినట్లు అయిందని, యూనివర్సిటీలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బాసటగా నిలబడాలని ఆయన అన్నారు. పేదోడి విద్యకు కేసీఆర్ యముడిలా నిలిచాడని, గత ప్రభుత్వం యూనివర్సిటీ జీతాలకు చేతులు చాపేలా చేసిందిని ఆయన హాట్ కామెంట్స్ చేసారు.









## జాతీయ స్థాయి శిక్షణకు ఎంపికైన లచ్చపేట మోడల్ స్కూల్ విద్యార్థులు




**సిద్దిపేట పవర్ న్యూస్:** ఇస్రో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యువికా 2025 శిక్షణ కార్యక్రమానికి జనవరి నెలలో దేశ వ్యాప్తంగా 9వ తరగతి చదువుతున్న విద్యార్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానించింది. ఇందులో దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుండి 350 విద్యార్థులు ఎంపికయ్యారు. మన రాష్ట్రం నుండి 12 మంది విద్యార్థులు ఎంపిక కాగా వారిలో లచ్చపేట మోడల్ స్కూల్ లో 9వ తరగతి చదువుతున్న హర్షవర్ధన్, కౌశిక్, సుశాంత్ ముగ్గురు విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ విద్యార్థులు మే నెలలో 15 రోజులపాటు ఇస్రో పరిశోధన కేంద్రంలో శిక్షణకు వెళ్ళవలసి ఉంటుంది. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను,గైడ్ టీచర్ జ్యోతి గారిని పాఠశాల ప్రిన్సిపల్ సామలేటి బుచ్చిబాబు, మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు.



# సుజలనిధి కళావేదికల ప్రారంభం

- రాళ్ల బండి వెంకటరమణ చారిని అభినందించిన హరీష్ రావు

**సిద్దిపేట పవర్ న్యూస్:** ద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట చింతల శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో నూతనంగా నిర్మించిన సుజలనిధి, కళావేదికలను మాజీ మంత్రి ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు ఆదివారం రాత్రి ప్రారంభించారు. ఏకశిలా ఫ్యాబ్రికేటర్స్ రాళ్ళబండి వెంకట రమణ చారి స్వంత ఖర్చులతో వీటిని నిర్మించారు.ఈ సందర్భంగా సీతా రాముల స్వామి దేవాలయంలో హరీశ్ రావు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ ఛైర్మన్ వెంకట రమణ చారి ఎమ్మెల్యే హరీష్ రావును శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. అంతకుముందు రాళ్ళబండి వెంకట రమణ చారి ఆధ్వర్యంలో సీతా రాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి శ్రీ సీతారాముల కళ్యాణాన్ని కన్నులారా తిలకించారు. కళ్యాణం అనంతరం ఆలయ సన్నిధిలో అన్న సంతర్పణ కార్యక్రమాన్ని చేపట్టారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. అనంతరం నర్మెట గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే హరీశ్ రావు ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి జాప శ్రీకాంత్ రెడ్డి, కూతురు రాజిరెడ్డి, నాయకులు నారాయణ, శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, మహేందర్ గౌడ్ రాంమోహన్ తదితరులు పాల్గొన్నారు.



### శ్రీ స్వయంభూ వీరభద్ర స్వామి ని దర్శించుకొన్న

# పూజల హరికృష్ణ

**సిద్దిపేట పవర్ న్యూస్** ఈరోజు సిద్దిపేట నియోజకవర్గంలో సిద్దిపేట అర్బన్ మండలం వెలకటూరు గ్రామంలో శ్రీ స్వయంభూ వీరభద్ర స్వామి 16 వ వార్షికోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి పూజారి కృష్ణ గారు.ఆ తరువాత స్వామి వారి దర్శించుకొని స్వామి వారి ఆశీస్సులు తీసుకొని స్వామి పూజలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు గౌ పూజల హరి కృష్ణ గారిని ఘనంగా సన్మానించారు..ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ సభ్యులు ఉమాపతి, నరేష్, బొల్లు మహేష్, తదితరులు పాల్గొన్నారు,



## నేడు సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో నందిని సిధారెడ్డి బందారం కథలు ఆవిష్కరణ సభ

**సిద్దిపేట పవర్ న్యూస్:** ప్రఖ్యాత కవి, రచయిత, తెలంగాణ సాహిత్య ఆకాడమీ తొలి చైర్మన్ డాక్టర్ నందిని సిధారెడ్డి రచించిన "బందారం కథలు " పుస్తక ఆవిష్కరణ సభ మంగళవారం సాయంత్రం సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో జరుగుతుందని మంజీరా రచయితల సంఘం అధ్యక్షులు కె. రంగాచార్య, ప్రధాన కార్యదర్శి సిద్దెంకి యాదగిరి, తెలంగాణ వికాస సమితి జిల్లా అధ్యక్షులు నందిని భగవాన్ రెడ్డి ,తెరసం జిల్లా అధ్యక్షులు పొన్నాల బాలయ్య, గౌరవ అధ్యక్షులు తోట అశోక్, మరసం ఉపాధ్యక్షుడు అలాజ్ పూర్ శ్రీనివాస్ లు తెలిపారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం లో వారు మాట్లాడారు.. మంగళవారం సాయంత్రం 4:30 కి ప్రారంభం అయ్యే ఈ పుస్తకావిష్కరణ సభకు ముఖ్య అతిధిగా, పుస్తకావిష్కర్త గా ప్రముఖ పత్రికా సంపాదకులు, రచయిత కె. శ్రీనివాస్, పుస్తక రచయిత నందిని సిధారెడ్డి, శాసన మండలి సభ్యుడు దేశపతి శ్రీనివాస్, తదితరులు హాజరవుతున్నట్టు తెలిపారు. సభలో కవులు తైదల అంజయ్య, పొన్నాల బాలయ్య, సిద్దెంకి యాదగిరి తదితరులు సందేశాలు ఇస్తారని తెలిపారు.. సభకు పలువురు సాహితీ ప్రముఖులు హాజరావుతారని తెలిపారు. కవులు, కళాకారులు, రచయితలు, సాహితీ ప్రియులు సభకు హాజరై విజయవంతం చేయాలని కోరారు.




## షెడ్యూల్డ్ కులాల విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలకు ఆహ్వానం

**సిద్దిపేట పవర్ న్యూస్:** షెడ్యూల్డ్ కులాలలోని విద్యార్థిని విద్యార్థులను ఉన్నత చదువులు చదివేల ప్రోత్సహించడమే ప్రధాన లక్ష్యంగా షెడ్యూల్ క్యాస్ట్ ఎడ్యుకేషనల్ సొసైటీ పనిచేస్తుందని సొసైటీ అధ్యక్షుడు మహంకాళి అన్నారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీడియా సమావేశం లో సొసైటీ సభ్యులు పొన్నమల్ల రాములు తో కలిసి మాట్లాడారు. షెడ్యూల్ క్యాస్ట్ విద్యార్థిని విద్యార్థులైన పదవ తరగతి ఇంటర్ డిగ్రీ పీజీ ఆపై తరగతులు చదువుతున్న విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సొసైటీ ఆధ్వర్యంలో ప్రోత్సాహం అందిస్తున్నామన్నారు. అందులో భాగంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి రోజున ఈ పురస్కారాలు అందిస్తామని, ప్రతి విద్యార్థికి నగదు, ప్రశంసా పత్రం విద్యార్థులకు ఇవ్వనున్నట్లు తెలిపారు. సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన అన్ని వర్గాల షెడ్యూల్ క్యాస్ట్ విద్యార్థులు 10 తేదీలోపు సొసైటీ సభ్యులను సంప్రదించాలని లేదా 9440494886,9866362177,9553681116. నంబర్లకు వాట్సాప్ ద్వారా సర్టిఫికెట్లు పంపాలని సూచించారు. మంత్రి హరీష్ రావు సహకారంతో సొసైటీ ఏర్పాటు చేయడం జరిగిందని అప్పుడు చేకూర్చిన నగదును ఫిక్స్ డిపాజిట్ చేసి దానిపై వచ్చిన వడ్డీతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని గుర్తు చేశారు. ఈ మీడియా సమావేశంలో సొసైటీ సభ్యుల రామస్వామి, సత్యకృష్ణ చంద్రం, సత్యనారాయణ తదితరులుపాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఏఐకేఎస్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయండి

**సిద్దిపేట పవర్ న్యూస్:** కేంద్ర బిజెపి ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, స్వామినాథన్ కమిటీ సిఫార్సులను అమలు చేయాలని ఈ నెల 9 తేదీన కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కత్తుల భాస్కర్ రెడ్డి, కార్యదర్శి ఏడవల వనేశు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎటువంటి చెరుదులు లేకుండా 2 లక్షల వరకు బ్యాంకు రుణమాఫీ చేయాలని, పంటల బీమా పథకం అమలు చేయాలని, మిర్చి క్వింటాల్కు 25 వేల రూపాయలు చెల్లించాలని, పత్తి క్వింటాల్కు 16 వేల రూపాయలు మద్దతు ధర కల్పించాలని సన్న వడ్లకు 500 రూపాయలు బోనస్ చెల్లించాలని వివిధ రకాల రైతుల సమస్యలను పరిష్కరించాలని రైతులంతా కలెక్టరేట్ కార్యక్రమానికి అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# రాజ్యాంగ రక్షణకాంగ్రెస్ తోనే సాధ్యం

- సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ
- వాడ వాడల్లా ఉత్సాహంగా రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర
- జై భీమ్ జై బాపు నినాదం తో మార్మోగుతున్న గ్రామాలు
- బిజెపి మత రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారు సిద్దిపేట ఇంచార్జ్ పూజల హరికృష్ణ



**సిద్దిపేట పవర్ న్యూస్:** ఈ రోజు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర సిద్దిపేట అర్బన్ మండలం వెల్కటూరు గ్రామంలో జరిగింది. ఈ పాదయాత్ర సిద్దిపేట నియోజకవర్గం ఇంచార్జి పూజల హరికృష్ణ పాల్గొన్నారు, ఈ సందర్భంగా హరికృష్ణ గారు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం మత రాజకీయాల కు పాల్పడుతుందని రాజ్యాంగాన్ని ఉల్లంగిస్తుందని పార్లమెంటు సాక్షిగా బిజెపి నాయకులు రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను అవమానపరిచారు ప్రజల ను రెచ్చగొట్టి మత రాజకీయాలను చేస్తున్న బీజేపీ ని గద్దె దించాలని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ని అవమాన పరిచిన కేంద్ర హోమ్ మంత్రి అమితాషా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు, ఈ సందర్భంగా స్వాతంత్రం కోసం కొట్లాడిన గాంధీజీని, రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తూ రాజ్యాంగ విలువలు కాపాడుదామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు మార్క సతీష్,డీసీసీ మహిళ అధ్యక్షులు ముద్దం లక్ష్మి, అర్బన్ మండలం అధ్యక్షులు బిక్షపతి, దాస అంజన్న, వెంకట్ రెడ్డి,సత్య నారాయణ,

పూజల గోపి కృష్ణ, కొత్త మహిపాల్ రెడ్డి, ఎర్ర మహేందర్,చెంది శ్రీనివాస్ ముదిరాజ్, ఉప్పెరెట్ల సంతోష,ప్రవీణ్, నగేష్,
**గ్రామశాఖ అధ్యక్షుడు**
**బొల్లు మహేష్**
**నరేష్ మల్లమ్మారి శెంకర్**
**బరిగేలా నరేష్**
**బత్తిని వెంకటేశం గౌడ్ మాజీసర్పంచ్**
**బత్తిని పెద్ద లింగం లింగ గౌడ్**
**గీకూరు లింగం సిద్దేనకి రాజు సుంక రాజు**
**రచమళ్ళ కనకయ్య**
**రొంపల్లి అశోక్ తదితరులు పాల్గొన్నారు**

### సేంద్రీయ పంటలను పండించండి వాటిని

# తినండి ఆరోగ్యంగా ఉండండి



**సిద్దిపేట పవర్ న్యూస్:** చేర్యాల మండలం నాగపురి గ్రామంలో జక్కుల తిరుపతి అనే రైతు గత 11 సంవత్సరాల నుండి బుద్ధా రైస్ నాటు విత్తనాలు పండిస్తున్నాడు తను గత 11 సంవత్సరాల నుంచి ఇప్పటివరకు 350 రకాల విత్తనాలు పండించాడు అందులో మేలు రకమైన ఒక సీడ్ ఎంచుకున్నాడు అందులో ఒక్క రకమైన సీడు ఉత్తరప్రదేశ్ లో పండే కాలా నామ అని విత్తనాన్ని తీసుకొని వచ్చి మన సౌత్ ఇండియాలో మన తెలంగాణ లో సిద్దిపేట జిల్లాలో చేర్యాల మండలంలో నాగపురి గ్రామం లో పండిస్తున్నాడు ఎందుకంటే దానివల్ల మనకు చాలా లాభాలు ఉన్నాయని రైతు తెలుపుతున్నాడు అవి రీసెంట్ గా వచ్చిన కోవిడ్ లో చాలామంది జింకులోపాలు ఇమ్యూనిటీ పవర్స్ లేకపోవడం వల్ల చాలామంది చనిపోయారు కాబట్టి ఈ విత్తనాలు వేసుకొని ఇవి తింటే జింకు పవర్ ఇమ్యూనిటీ పవర్స్ చాలా అత్యధికంగా ఉంటాయి ఈ విత్తనాన్ని 3000 సంవత్సరాల క్రితం గౌతమ్ బుద్ధుడు ఇచ్చాడని చెబుతున్నాడు రైతు ప్రస్తుతం సమాజానికి ఇలాంటి కాలా నమ రైస్ చాలా అవసరం అని చెబుతున్నాడు, క్యాన్సర్ మరియు హార్ట్ ఎటాక్ ప్రెగ్నెంట్ ఉన్నవారు తింటే పిల్లలకు ఎలాంటి ప్రాబ్లమ్స్ రాకుండా జాగ్రత్తలు పడవచ్చు అని చెబుతున్న రైతు కాబట్టి అందరూ కాల నమసీడ్ వాడాలని రైతు కోరుతున్నాడు క్వింటాల్కి 15వేల చొప్పున ఖరీదు ఉంటుందని రైతుకు అతిక లాభం కూడా ఉంటుంది దీని వలన కాలా నామక్ అనే పేరు ఎందుకు వచ్చింది అంటే వడ్లు నల్లగా ఉంటాయి కానీ బియ్యం తెల్లగా ఉంటాయి మరియు సుహాసన వస్తుంది అందుకే కాలా నమ అనే పేరు వచ్చింది అని రైతు తెలుపుతున్నాడు.

## గుండెపోటుతో జూనియర్ అసిస్టెంట్ మృతి

- పాలమాకులలో నెలకొన్న విషాదం



**సిద్దిపేట పవర్ న్యూస్:** సిద్దిపేట జిల్లా కలెక్టరేట్లో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహించే పంగ మల్లయ్య సోమవారం గుం డె పో టు తో మరణించారు. పాలమాకుల గ్రామానికి చెందిన పంగ మల్లయ్య వీఆర్ఏ గా పని చేస్తూ ఇటీవల జూనియర్ సహాయకుడిగా పదోన్నతి పొందాడు. సోమవారం ఉదయం పాలమాకులలోని తన ఇంటి నుంచి కలెక్టరేట్ కు వెళ్లేందుకు సిద్ధమవుతుండగా ఆకస్మాత్తుగా చాతి నొప్పి వచ్చింది. దీంతో కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలిస్తుండగా ఆసుపత్రికి చేరక ముందే చనిపోయారు. పంగ మల్లయ్య మరణంతో పాలమాకుల గ్రామంలో విషాదం నెలకొంది. మల్లయ్య ఆకస్మిక మరణంతో అతని భార్య గీత, ఇద్దరు కుమారులు నిఖిలేష్ (9), విద్యాదీప్(8) రోదనలు పలువురి కంటి తడి పెట్టించాయి. మల్లయ్య అంత్యక్రియల నిమిత్తం కలెక్టరేట్ కు చెందిన అధికారులు రూ.20 వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు.

### రాజ్యాంగా వ్యతిరేక బీజేపీ ప్రభుత్వం పట్ల

# ప్రజలు నిరసనలు వ్యక్తం చేయాలి



**సిద్దిపేట పవర్ న్యూస్:** జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశానుసారం జై బాపు జై భీమ్ జై సంవిధాన్ పాదయాత్ర కార్యక్రమంలో భాగంగా సోమవారం చేర్యాల మండలంలోని ముస్త్యాల, వీరన్నపేట, చుంచనకోట గ్రామాల లో జరిగింది. పాదయాత్రలో భాగంగా చేర్యాల మండలం వీరన్నపేట గ్రామంలో జరిగిన కార్యక్రమంలో తొలుత అంబేద్కర్ , గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి అంబేద్కర్ ,మహాత్మా గాంధీ ,రాజ్యాంగాన్ని చేతపట్టుకుని పాదయాత్రగా గ్రామంలో పర్యటించారు. గ్రామ అధ్యక్షులు సువర్ణ శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశాన్ని ఉద్దేశించి చేర్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంజే మల్లేశ్ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని అవమానపరుస్తూ ప్రజల స్వేచ్ఛకు భంగం కలిగించేలా వ్యవహరిస్తోందని మండిపడ్డారు.పార్లమెంట్ సాక్షిగా బీజేపీ కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై ప్రధాన మంత్రి మోదీ సమర్థించడం సిగ్గుచేటని,ప్రధాని మౌనం వహించడం పట్ల దేశ ప్రజలు విసిగి పోతున్నారు.రాజ్యాంగం ద్వారా ప్రజలకు మేలు జరుగుతుందని,బడుగు బలహీన వర్గాల ప్రజల పక్షాన వారియొక్క నైతిక సామాజిక హక్కుల పరిరక్షణ కోసం రాజ్యాంగా అండగా ఉంటుందని అటువంటి రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలిగించే బీజేపీ ప్రభుత్వానికి బీజేపీ నాయకత్వానికి ప్రజలు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే గత పదేళ్ల లో జరగని అభివృద్ధి పనులను,సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు.గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక దృష్టితో ఆకునూరు గ్రామంలో ఇప్పటికే 50 లక్షలతో అంతర్గత రోడ్ల నిర్మాణం చేపట్టామని తెలిపారు.రానున్న రోజుల్లో ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమలో చేర్యాల మండల అధ్యక్షులు కొమ్ము రవి, మండల కోఆర్డినేటర్ మేడ శ్రీనివాస్, జిల్లా యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అందే నాని, అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కార్క సంతోష్, వీరన్నపేట గ్రామ శాఖ అధ్యక్షుడు సూర్ణ శ్రీకాంత్,గ్రామ యువజన విభాగం అధ్యక్షులు పెద్దింటి రాకేష్, కొండాపురం మధు, కేసరి నరసింహులు, పొన్నబోయిన ఎల్లయ్య,వివిధ మండల మార్కెట్ కమిటీ డైరెక్టర్లు జిల్లా అధ్యక్షులు మండల,గ్రామ సీనియర్ నాయకులు,మహిళా నాయకులు,పార్టీ అనుబంధ నాయకులు,ప్రజలు ,కోఆర్డినేటర్లు అందరూ పాల్గొన్నారు..

## కట్కూర్ లో సన్న బియ్యం పంపిణీ చేసిన చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్

**సిద్దిపేట పవర్ న్యూస్:** మండలంలోని కట్కూర్ గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ శ్వేతా వెంకటచారి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద మధ్యతరగతి కుటుంబాలకు న్యాయం జరిగే విదంగా ప్రజా ప్రభుత్వం ముందుకు వెళ్తుంది అనడానికి నిదర్శనం అని అన్నారు. సన్న బియ్యాన్ని పేద ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పుట్ట నర్సింహులు,తదితరులు పాల్గొన్నారు.



సిద్దిపేట పవర్
తెలుగు దినపత్రిక
08.04.2025
మంగళవారం | హైదరాబాద్



## రాజగోపాల్ పేట గ్రామంలో ఉచిత వైద్య శిబిరం

**సిద్దిపేట పవర్ న్యూస్**ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మిట్టపల్లిలోని సురభి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి, సురభి వైద్య కళాశాలల సంయుక్త ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని రాజగోపాల పేట గ్రామంలో సోమవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సురభి ఆసుపత్రి పీఆర్వో పరశురాములు మాట్లాడుతూ సురభి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తమ ఆసుపత్రిలో గల వైద్య సేవలను వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ సాంస్కృతిక ప్రదర్శనల ద్వారా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం గురించి వివరించారు. ఈ కంటి శిబిరంలో 230 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఆపరేషన్ అవసరం అయిన వారిని హాస్పిటల్ కి రెఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో కంటి సంబంధిత వైద్య నిపుణులు, నర్సింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ ఈ నెల 31 వరకు పొడిగింపు

**సిద్దిపేట పవర్ న్యూస్**ఎల్ఆర్ఎస్ 25 శాతం రిబేట్ అవకాశం ఈనెల 31 వరకు ప్రభుత్వం పొడిగించినందున లబ్ధిదారులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకునేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి అధికారులకు ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ గరీమ అగ్రవాల్ తో కలిసి సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి ఎల్ఆర్ఎస్, రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ గృహ నిర్మాణం, వేసవి కాలంలో త్రాగునీరు సరఫరా పై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 31 వరకు జిల్లాలో 15 నుంచి 20 శాతం వరకు మాత్రమే ఎల్ఆర్ఎస్ పేమెంట్ చేశారని, 25% రిబేట్ తో ఏప్రిల్ 31 వరకు ఎల్ఆర్ఎస్ చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం ఇచ్చినందున గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల లబ్ధిదారులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకునేందుకు వారికి ప్రత్యేకంగా ఫోన్ చేయడం, మెసేజ్ పంపించి అవసరమైతే స్థానిక అధికారులు వారి వద్దకు వెళ్లి ఎల్ఆర్ఎస్ పేమెంట్ చేసుకునేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు.రాజీవ్ యువ వికాసం కోసం దరఖాస్తు చేసుకోవడానికి ఈనెల 14వ తేదీ వరకు అవకాశం ఉన్నదని అధిక సంఖ్యలో లబ్ధిదారులు దరఖాస్తు చేసుకునే చూడాలని అన్నారు. అదేవిధంగా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న వారి నుండి ఫిజికల్ గా సర్టిఫికెట్స్ ను త్వరగా సేకరించాలని అన్నారు.



ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఎంపిక చేసిన పైలెట్ గ్రామాలలో చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల ప్రగతిని వేగిరం చేయాలని అన్నారు. నిర్దేశిత విస్తీర్ణంలో మాత్రమే నిర్మాణాలు జరిగేలా చూడాలని, బేస్మెంట్ వరకు నిర్మాణం పూర్తయిన ఇండ్ల ఫోటోలను ఆన్లైన్లో పొందుపరచాలని అన్నారు. ఇంకా నిర్మాణాలు ప్రారంభించని లబ్ధిదారులతో సమావేశం నిర్వహించి త్వరగా నిర్మించేలా చూడాలని అన్నారు. మిగతా గ్రామాలు మున్సిపాలిటీలలో దరఖాస్తుల రీ వెరిఫికేషన్ త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ఈ వేసవి కాలంలో గ్రామాలు మరియు పట్టణాలలో త్రాగునీటి సమస్య రాకుండా ముందస్తుగా నిర్దేశించుకున్న మాస్టర్ ప్లాన్ ప్రకారం త్రాగునీటి సరఫరా చేయాలని, సమస్య తలెత్తితే స్థానికంగా అందుబాటులో ఉన్న వనరులతో సమస్యలను మీ స్థాయిలోనే పరిష్కరించాలని సమస్య మరీ పెద్దదైతే మా దృష్టికి తీసుకురావాలని అధికారులకు సూచించారు.సమావేశంలో డిఆర్ఓ నాగరాజమ్మ, డిపిఓ దేవకీదేవి, హౌసింగ్ పీడీ దామోదర్ రావు, డిటిసిపిఓ వందనం, డివిజనల్ పంచాయతీ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, ఎంపీ ఓలు, హౌసింగ్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



## గుర్జకుంట గ్రామాన్ని సందర్శించిన చేర్యాల ఎస్ఐ ని

**సిద్దిపేట పవర్ న్యూస్** గ్రామంలో ఎలాంటి శాంతి భద్రతల సమస్యలు లేకుండా కుల మత వర్గ విభేదాలు లేకుండా అందరూ కలిసిమెలిసి ఉండాలని సూచించారు. పాత కక్షలు పగలు మనసులో పెట్టుకొని ఎవ్వరు కూడా ఏమీ సాధించలేరని తెలిపారు. ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా పోలీస్ స్టేషన్ కు వస్తే ఇరు వర్గాలను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహిస్తామని తెలిపారు. ఎవరు కూడా చట్టాన్ని చేతిలోకి తీసుకోవద్దని తెలిపారు ఆవేశంగా నిర్ణయాలు తీసుకుని జీవితాలు పాడు చేసుకోవద్దని తెలిపారు. కేసులు నమోదైతే యువకులకైతే ప్రైవేటు ప్రభుత్వ ఉద్యోగాలు వచ్చుడు చాలా కష్టమవుతుందని తెలిపారు. ప్రతి ఉద్యోగానికి పోలీస్ వెరిఫికేషన్ సర్టిఫికెట్ చాలా ముఖ్యమని తెలిపారు. చిన్న చిన్న విషయాలకు కేసులలో ఇరికి బంగారు భవిష్యత్తును చెడగొట్టుకోవద్దని తెలిపారు. ప్రతి సమస్యకు కచ్చితంగా పరిష్కారము ఉంటుందని తెలిపారు. ప్రజల రక్షణ మరియు సెన్సాఫ్ సెక్యూరిటీ గురించి సీసీ కెమెరాలు చాలా ముఖ్యం, సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి, గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దు,ఆన్లైన్ మోసాల బారిన ఎవరు కూడా పడవద్దని తెలిపారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే 1930 సైబర్ సెల్ జాతీయ హైల్ప్ నెంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. గ్రామంలో ఎవరు కూడా బెల్ట్ షాప్ నడపవద్దని సూచించారు.గ్రామంలో ఎవరైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహించినట్లయితే మరియు ఎవరన్నా అనుమానాస్పదంగా కనిపించిన వెంటనే డయల్ 100 కు కాల్ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రొబిషనరీ ఎస్ఐ సమత, పోలీస్ సిబ్బంది గ్రామ ప్రజలు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## నీలాంటి గుంట నక్కను మాత్రం కాదు..

**సిద్దిపేట పవర్ న్యూస్** స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వ్యాఖ్యలపై జనగామ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కౌంటరిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ దయతో గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఓ గుంట నక్క.. తనను బొచ్చు కుక్క అని విమర్శిస్తోందని అన్నారు. అవును నేను కుక్కనే.. నన్ను నమ్మిన కేసీఆర్‌కు విశ్వాసమైన కుక్కలా ఉంటా.. కానీ ఒక పార్టీలో గెలిచి అధికారం కోసం మరో పార్టీలోకి దుంకే నీలాంటి గుంటనక్కను మాత్రం కాను అంటూ సెటైర్ వేశారు.బీఆర్ఎస్ రజతోత్సవాల్లో భాగంగా ఈ నెల 27వ తేదీన ఎల్కతుర్తిలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో జనగామ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి.. మండల పార్టీ నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.



## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన పిఏసిఎస్ చైర్మన్ నల్ల నరేందర్ రెడ్డి

**సిద్దిపేట పవర్ న్యూస్**:వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, దళారుల నమ్మి మోసపోద్దని సిద్దిపేట పిఏసిఎస్ చైర్మన్ నల్ల నరేందర్ రెడ్డి అన్నారు. సోమవారం ఏఎంసి సిద్దిపేట యందు పిఏసిఎస్ సిద్దిపేట వారి ఆధ్వర్యంలో చైర్మన్ నల్ల నరేందర్ రెడ్డి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రభుత్వం గ్రేడ్ "A"రకం కు ధర 2320 రూపాయలు గాను ,సాధారణ రకం కు 2300 గాను నిర్ణయించారు. అదనంగా సన్న రకం ధాన్యం కు 500 రూపాయలు చెల్లించటం జరుగుతుంది అని అన్నారు. రైతులు తాము పండించిన ధాన్యాన్ని దళారుల కు అమ్మకుండా కొనుగులు సెంటర్ కు తీసుకు వచ్చి మద్దతు ధర పొందాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిజిస్ట్రార్ అమృత సేన రెడ్డి , మార్కెట్ కమిటీ కార్యదర్శి వెంకటయ్య , సూపర్ వైజర్ సురేష్ , సంఘ సీఈవో ,సిబ్బంది ,రైతులు, హమాలిలు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య రక్షణే జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ లక్ష్యం

- టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి

**సిద్దిపేట పవర్ న్యూస్**:ప్రజాస్వామ్య రక్షణే జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ లక్ష్యం అని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి పేర్కొన్నారు. సోమవారం ముంద్రాయి, రాజగోపాల్ పేట గ్రామాలలో కార్యక్రమ ఇంచార్జులు బొమ్మల యాదగిరి, పయ్యావుల యెల్లం యాదవ్ ల పర్యవేక్షణ లో జరిగిన పాదయాత్ర కు ముఖ్య అతిధులు గా పాల్గొని మాట్లాడారురాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యమని, ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదానికి పిలుపునిచ్చినట్లు పేర్కొన్నారు.

మన దేశ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. నేడు పేద, బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని, ప్రధానికి పేద ప్రజల కంటే బడాబాబులు ముఖ్యమన్నారు. రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం



కాదని, అంబేడ్కర్, గాంధీ, పూలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనలతో కూడిన దేశం లో 90 శాతం ప్రజలకు ఒక పవిత్ర గ్రంథమన్నారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు. అమిత్ షా అంబెడ్కర్ ను పార్లమెంట్ సాక్షిగా అవమానించారన్నారు. గ్రామ, మండల స్థాయిలో ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు తప్పేటశంకర్,ఉపాధ్యక్షులు గాండ్ల రమేష్, ఎస్సి సెల్ జిల్లా కన్వీనర్ ముస్త్యాల యాదగిరి, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు అజాజోద్దీన్,యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు బాగు శ్రీకాంత్ యాదవ్,మండల యువజన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ దేవులపల్లి రాజు,బొల్లు సంజీవ్ యాదవ్, మాజీ సర్పంచ్ చేర్యాల బాలయ్య, ఎన్ ఎస్ యుఐ రాష్ట్ర కార్యదర్శి దావుద్, ఘనపూర్ రమేష్,కూసుంభ రాజేశం, చిలుక శేఖర్ రెడ్డి, మ్యాక రజినీకాంత్, అనుముల జైపాల్ రెడ్డి ఐలయ్య, రాములు, నాగరాజు,కనకయ్య,రమేష్, రాజేందర్, కృష్ణ, వినోద్, విద్యసాగర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి @ 54

**సిద్దిపేట పవర్ న్యూస్**ప్రజా సమస్యలు సత్వర పరిష్కారానికి ప్రజావాణి దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం ద్వారా జిల్లా అదనపు కలెక్టర్లు గరీమా అగ్రవాల్, అబ్దుల్ హమీద్ లతో కలిసి ఫిర్యాదుదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. వారితో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు సత్వరమే న్యాయం చేయాలని జిల్లా అధికారులను ఆదేశించారు.జిల్లా నలుమూలల నుంచి పలువురు అర్జిదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజావాణిలో భూ సంబంధిత, హౌసింగ్, ఆసరా పింఛన్ల మొత్తం 54 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. అర్జిదారులకు న్యాయం చేసి తిరిగి అర్జి పెట్టుకోకుండా పని చెయ్యాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగరాజమ్మ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# జై బాపు! జై భీమ్! జై సంవిధాన్!

**సిద్దిపేట పవర్ న్యూస్**అంబేద్కర్ ,మహాత్మా గాంధీ ,రాజ్యాంగాన్ని చేతపట్టుకుని పాదయాత్రగా గ్రామాల్లో పర్యటించారు.

గ్రామ కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశాన్ని ఉద్దేశించి కొమురవెల్లి మండల అధ్యక్షులు మహదేవుని శ్రీనివాస్ గారు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని అవమానపరుస్తూ ప్రజల స్వేచ్ఛకు భంగం కలిగించేలా వ్యవహరిస్తోందని మండిపడ్డారు.పార్లమెంట్ సాక్షిగా బీజేపీ కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై ప్రధాన మంత్రి మోదీ సమర్థించడం సిగ్గుచేటని,ప్రధాని మౌనం వహించడం పట్ల కాంగ్రెస్ పార్టీ దేశ వ్యాప్తంగా జై బాపు జై భీమ్ జై సంవిధాన్ నినాదం దేశంలోని అన్ని రాష్ట్రాలలో పాదయాత్రగా పర్యటిస్తుంది.ఏఐసీసీ,టీపీసీసీ పిలుపు మేరకు ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి శ్రీమతి మీనాక్షి నటరాజన్ గారి సూచనలతో సిద్దిపేట జిల్లాలో పాదయాత్రగా పర్యటిస్తుంది ఏఐసిసి, టీపీసీసీ పిలుపుమేరకు ఏసిసి రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి శ్రీమతి మీనాక్షి నటరాజన్ గారి సూచనలతో సిద్దిపేట జిల్లాలో పాదయాత్ర కార్యక్రమం ప్రారంభమైందని తెలిపారు జిల్లాలోని అన్ని మండలాల మరియు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు పార్టీ, నాయకులు ,కార్యకర్తలు, ప్రజలకు అవగాహన కల్పిస్తూ జై బాపు ,జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్ర చేస్తున్నారని తెలిపారుబడుగు బలహీన వర్గాలకు అండగా ఉన్న రాజ్యాంగాన్ని కూలి చేసేందుకు సిద్ధమవుతున్న బిజెపి నాయకత్వానికి ప్రజలే బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు..తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే గత పదేళ్లలో జరగని అభివృద్ధి పనులను ,సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు.. గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక దృష్టితో పోసానిపల్లి గ్రామంలో ఇప్పటికే డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కాంగ్రెస్ పార్టీ దృష్టి సారించింది అనడంలో ఎలాంటి సంశయోక్తి లేదు ఇలాగే కాకుండా కొమురవెల్లి మండలం అన్ని రకాలుగా అభివృద్ధి పథంలో నడవాలని ఆశించుకుందాం ఈ కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ సుంకరి శ్రీనివాస్ రెడ్డి, సహాయ కోఆర్డినేటర్ భూమని బాల్ రాజు,సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు మెరుగు శ్రీనివాస్ గారు, PACS చైర్మన్ మెరుగు కృష్ణ గారు, కొమురవెల్లి దేవస్థానం ధర్మకర్తలు లింగంపల్లి శ్రీనివాస్, కాయిత మోహన్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు శ్రీనాథ్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి సనాది భాస్కర్, మండల బి.సి సెల్ అధ్యక్షులు గొల్లపల్లి శ్రీనివాస్, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎరుపుల కృష్ణ, కిసాన్ సేల్ అధ్యక్షుడు బొచ్చు ఎల్లయ్య, సేవాదళ్ అధ్యక్షులు బుడిగ అశోక్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు దేవరాయ రాజలింగం, మండల ఆర్గనైజర్ జంగని రవి, మండల కార్యదర్శులు పంజాల మల్లేశం, స్వాములపల్లి రమేష్,సార్ల లింగం,రాకం ప్రభాకర్, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు చుంచు శ్రీనివాస్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏర్పుల రాజు, ఉపాధ్యక్షులు వంగ ప్రసాద్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎక్కలదేవి మల్లిఖార్జున్, కార్యదర్శి ఉప్పల వంశీ కృష్ణ,ఐనాపూర్ తాజా మాజీ సర్పంచ్ చెరుకు రమణారెడ్డి, కొమురవెల్లి గ్రామ శాఖ అధ్యక్షులు లింగంపల్లి కనకరాజు, రసూలాబాద్ గ్రామ శాఖ అధ్యక్షులు, జనగాం శ్రీకాంత్,ఐనాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు మల్లం బాలయ్య, తపాస్పల్లి గ్రామ శాఖ అధ్యక్షులు పుట్ట నర్సింహులు,గురువన్నపేట గ్రామ శాఖ అధ్యక్షులు బ్రాహ్మణపల్లి చంద్రం, మరియు వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు ,మహిళ నాయకురాలు, ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# నంగునూరులో కార్డెన్ సెర్చ్

**సిద్దిపేట పవర్ న్యూ**:సిద్దిపేట జిల్లా అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ (ఏసీపీ) మధు, పేట రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీను, రాజగోపాలపేట ఎస్సై ఆసిఫ్ ఆధ్వర్యంలో పోలీసులు సోమవారం సాయంత్రం నంగునూరులో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. డాగ్ స్క్వాడ్ తో తనిఖీ నిర్వహించారు. గ్రామంలోని ప్రతి వీధిలో నిర్వహించిన తనిఖీల్లో 58 వాహనాల ఆర్ సి, వాహనదారుల డ్రైవింగ్ లైసెన్సులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఏసీపీ మధు మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా కార్డెన్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు వివరించారు. ప్రజలు కార్డెన్ సెర్చ్ కు సహకరించాలని కోరారు

